“నాయాల్ది శానా పొద్దెక్కిందే” అనుకొంటూ చివరి వరకూ కాలిన చుట్ట అవతల పారేసి, తలకు చుట్టిన తువ్వాలు విప్పి, చెట్టు మొదలు దగ్గర ‘ఛూ....ఛూ....’ అంటూ ఎండుటాకులు ఎగిరి దూరంగా వెళ్ళేట్లు విసరి కూర్చున్నాడు సోమయ్య. అక్కడ నుంచి రోడ్డు ఆ చివరి నుండి, ఈ చివరి వరకూ పరిశీలించి చూసాడు. ఎండ ఉధృతానికి తారురోడ్డు మీద తళతళామంటూ ఎండమావులు మెరుస్తున్నాయి. తనకు కొద్ది దూరంలో నల్ల కళ్ళద్దాల సూటువాలా నిలబడి ఉన్నాడు. క్రిందికి తిరిగిన పొడవయిన మీసాలు, చిక్కటి తడ అడవిలా పెరిగి ఉన్న నెత్తి మీది హిప్పీ జుట్టు అతని ప్రత్యేకతలు. ‘జైల్లోంచి పరుగెత్తుకొచ్చిన దొంగ నాగున్నాడే’ అనుకున్నాడు సోమయ్య.

“సామీ! కావలికి ఎల్లే బస్సు ఎప్పుడొత్తాది” అనడిగాడు తన అవసరము కాబట్టి. అవతలి హిప్పీవ్యక్తి ఇతన్ని ఎగాదిగా చూపి మరలా రోడ్డు వేపు దృష్టి సారించాడు. ‘నాయాల్ది బస్సు నాగుందే’ అనుకొని లేచి పరుగెత్తుకు వెళ్ళి చేయెత్తాడు సోమయ్య. అది జవాబు చెప్పకుండా వెళ్ళిపోయింది.

“నాను నారాయణపురం నుంచి ఏడు మైళ్ళు నడిచి వత్తున్నానండీ. ఎద్దును కొనాల అందు కోసం గుంటూరు కెళ్దామని” స్వగతంలో అన్నట్లు పైకే అనేసాడు సోమయ్య.

అవతలి సూటువాలాకు విసుగు పుట్టినట్లుంది. “ఐ ...సీ....అలాగా, మీ ఊర్లో లేవేమిటి ఎద్దులు....” సోమయ్యను పరిశీలనగా చూస్తూ కూలింగ్ అద్దాలు సర్దుకొన్నాడు సూటువాలా. ముక్కుకూ, చెవులకూ బంగారు పోగులున్నాయి. పొడవైన తల వెంట్రుకలను చుట్టి వెనుక ముడి వేసుకున్నాడు. చొక్కాకు బదులు వంటి మీద ఖద్దరు బనీను మాత్రమే ఉంది. ఎర్ర ఖద్దరు పంచె గోచి పోసి కట్టాడు. ఒక చేతిలో పొడవైన ముల్లుకర్ర. రెండవ చేతిలో మడిచిన కాకీ సంచి ఉంది.

‘మా వూర్లో మంచెద్దులు దొరకవు దొరా! గుంటూర్లో జాతెద్దులు కొందామని రెండు వేలు ఎతకపోతున్నా....గుంటూరు పక్కూళ్ళో మా సుట్టాలుండార్లే ....” చెప్పుకు పోతున్నాడు సోమయ్య.

“పరేలే! ఏదో బస్సు వస్తున్నట్లు

# ఆచరణలో ఆదర్శాలు



## పొట్లూరి సుబ్రహ్మణ్యం

ఉంది. కావలి దాకా తీసుకువెళ్తాను. అక్కడ్నుంచి గుంటూరు వెళ్దువు గాని'' అంటూ దూరంగా దృష్టి సారించాడు.

“మీకు దణ్నం ఎడతాను దొరా! ఆ సాయం చేయండి'' అంటూ కృతజ్ఞతలు చెప్పుకొన్నాడు సోమయ్య.

అంతకు ముందు వారంలోనే గాలి వాన కొట్టడం వలన అక్కడ ఉండవలసిన ప్రభుత్వపు ఆర్.టి.సి. బస్టాండు పేరుతో ఉన్న రేకుల షెడ్డు కొట్టుకుపోయింది. అది ఒక ఊరు కాకపోయినప్పటికీ, చుట్టూ ఉన్న నాలుగు ఊర్లకు అనుకూలంగా ‘దామవరం’ అనే పేరుమీద ఒక బస్సు స్టాపు ఉంది.

‘యామయినా సదూకొన్నోళ్ళు, సదూకున్నోళ్ళే’, “తమరు ఉద్దోగం సేత్తుండరా'' అడిగాడు సోమయ్య.

“ఆఁ!....బాంకులో ఆఫీసర్ని!'' అన్నాడు సూటువాలా.

ఇంతలో బస్సు రావటం, ఎక్కడం

జరిగింది. సోమయ్యను తన ప్రక్కనే కూర్చోబెట్టుకొన్నాడు సదరు ఆఫీసరు. ఇద్దరూ ఎన్నో విషయాలు మాట్లాడుకొన్నారు. బ్యాంకు లోన్లు తీసుకునే పద్ధతి గురించి, తిరిగి చెల్లించటంలోని ఇబ్బందులను గురించీ, తనకున్న ఎన్నో సందేహాలను తీర్చుకున్నాడు సోమయ్య. తను ఆఫీసరులాంటోడి ప్రక్కన కూర్చున్నందుకు గర్వంగానూ, హోదాగానూ ఉంది. మొదట్లో అతని ఆకారం చూసి తను వేసుకున్న అంచనా తప్పని తెలిసి సిగ్గుపడ్డాడు సోమయ్య.

బస్సు కావలిలో ఆగిపోయింది. సోమయ్య దిగి వేరే బస్సు కోసం చుట్టూ చూశాడు. ఎవర్ని అడిగినా తను వెళ్ళే బస్సు ఏదో చెప్పటం లేదు. దూరంగా సిగరెట్ వెలిగించుకుంటూ ఆఫీసరు వస్తున్నాడు. తను బాగా కష్టపడి సేద్యం చేసి తన పిల్లల్ని అంతవాళ్ళని చెయ్యాలని మనసులోనే ప్రతిజ్ఞ చేశాడు సోమయ్య.

"దండాలండీ! నన్ను గుంటూరు ఎళ్ళే బస్సు ఎక్కించండి!"

"నీవు గుంటూరు చేరేసరికి రాత్రి పన్నెండు అవుతుంది. అక్కడ నుంచిఎలావెళ్ళగలవు సోమయ్యా" అంటూ ఒక సిగరెట్ సోమయ్యకు ఇచ్చాడు వద్దంటున్నా.

"నాకు అలవాటేనండీ! నాను పోగలను."

"సరే! అయితే నాతో ఉండు. నేను విజయవాడ వరకూ పోవాలి."

"సానా మంచిదండీ! మీలాంటోళ్ళు, సదూకున్నోళ్ళు ఉండబట్టే దేశం ఇట్టా ఉందేది. మిమ్మల్ని దేముడు సల్లగా సూత్తాడు."

ఆఫీసరు ఎంక్వయిరీలోకి వెళ్ళివచ్చి సోమయ్యతో చెప్పాడు. ఎక్స్‌ప్రెస్ బస్సు రెండు గంటల తర్వాత నెల్లూరు నుంచి వస్తుందని, దాంట్లో వెళ్దామని. సోమయ్య సంచీ చంకలో పెట్టుకుని, వేరొక చేత్తో కర్ర వీపు కానించి పట్టుకొని ఆఫీసరు వెనకనే వినయంతో మసల సాగాడు. కొద్ది సేపట్లో ఆర్.టి.సి. బస్టాండులో లైట్లు వెలిగాయి ముసురుకుంటున్న చీకట్లను పారద్రోలుతూ.

o o o

విజయవాడ వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సు 'ఝూం' అంటూ వచ్చి తనకు ప్రత్యేకించిన నెంబరు ప్లాటుఫారం కెదురుగా ఆగింది. ముందు కండక్టర్ దిగాడు. తర్వాత పాసెంజర్లు ఒకరొకరే దిగుతున్నారు. ఆఫీసరు కండక్టరుతో ఏదో మాట్లాడాడు. సోమయ్య వైపు తిరిగి,

"సోమయ్యా! విజయవాడకు వెళ్ళే వాళ్ళకు మాత్రమే సీట్లున్నాయి. నీవు గుంటూరుకు నిలబడి రావలసి ఉంటుంది. ఇప్పుడొస్తావా లేక వెనుక బస్సులో వస్తావా?"

"నాకేం కష్టం లేదు. ఈ బస్సులోనే వత్తాను" ఎంతో వినయంగా అన్నాడు సోమయ్య.

బస్సు బయలుదేరే ముందు కండక్టరు టిక్కెట్లు కొడుతూ వస్తున్నాడు. ఆఫీసరు వంద రూపాయల నోటిచ్చి టిక్కెట్టుతో సహా చిల్లర తీసుకున్నాడు. సోమయ్య తన కాకీ సంచీ జాగ్రత్తగా తెరచి, పదుల వరుసలో మూడు నోట్లు తీసి కండక్టరు కిచ్చాడు. అతను టిక్కెట్టు ఇచ్చి, చిల్లర తరువాత యిస్తానంటూ ముందుకు పోయాడు.

"టికెట్టు మీద చిల్లర వ్రాశాడా?" అడిగాడు ఆఫీసర్.

"రాయలేదు దొరా!"

"మిస్టర్ కండక్టర్! టికెట్టు మీద ఆయనకు రావలసిన చిల్లరను వ్రాయండి. తరువాత ఎవరయినా మరచిపోయే ప్రమాదముంది...." అంటూ సోమయ్య చేతిలోని టికెట్టు తీసుకుని కండక్టరును వెనక్కు పిలిచాడు.

"ఇలా విసిగిస్తే ఎలా సార్?" అంటూ ఆఫీసర్ వైపొకసారి ఉగిమినట్లు చూసి టికెట్ మీద చిల్లర నోట్ చేశాడు కండక్టరు. సోమయ్య కళ్ళతోనే కృతజ్ఞతలు తెలిపాడు.

ఇంతలో కండక్టరు కేకలు పెద్దగా వినిపించసాగాయి. "ఏమయ్యా! ఆ మాట ముందే చెప్పవద్దా! లేదా! టికెట్ కొట్టిన తర్వాత డబ్బులు తగ్గాయంటే ఎవరు కడతారనుకొన్నావ్?"

"నేనెప్పుడూ మా వూరికి యింతేనండి ఇచ్చేది."

"అది అర్డినరీ బస్సులకు. ఇది ఎక్స్ప్రెస్ బస్సు, చార్జీలు ఎక్కువ అవుతుంది."

"లేవండీ: శానా అర్జంటుగా పోవాలి. ఒంగోలు ఆసుపెటలులో నా కూతురును సేర్చారు. కాన్పు శానా పెమాదంగా ఉందంట.ఎట్టాగో సద్దుకోండి"ముసలాయన ప్రాధేయపడుతున్నాడు.

"ఏం? నా చేతిది వేసుకోమంటావా? ఇట్లాగయితే మా జీతాలు మీకే సరిపోతాయి. ముందు డబ్బులు తియ్యి, లేకపోతే దిగు. ఇంకెవళ్ళన్నా ఒంగోలు పోయేవాళ్ళకు ఈ టికెట్ ఇస్తాను" అని, "ఏమండి. ఎవరయినా ఉన్నారా!" అన్నాడు మిగతా వాళ్ళను ఉద్దేశించి. ఎవరూ లేరన్నారు.

"చూశావా ఈ టికెట్ ఎవరికీ పనికి రాదు. నీవే కట్టాలి. డబ్బులు తియ్. నాకు పళ్ళా ఆలస్యమవుతోంది" గద్దించసాగాడు కండక్టర్. ముసలివాడు శూన్యంలోకి చూస్తున్నాడు. ఎదురుగా అతని కళ్ళకు ప్రసవ వేదన పడుతున్న తన కూతురు కనిపిస్తోంది. బస్సులో వాళ్ళంతా వీళ్ళవేపే వింతగా చూస్తున్నారు.

"అతనికి చార్జి ఎంత తగ్గిందండీ!" ఉన్నట్లుండి అడిగాడు ఆఫీసర్.

"రెండు రూపాయలు" ఖంగుమంది కండక్టర్ గొంతు.

"నేనిస్తాను. అతన్ని అడక్కండి"




నమూనా టోటల్ : 75

| | | |
|---|---|---|
| 24 | 29 | 22 |
| 23 | 25 | 27 |
| 28 | 21 | 26 |

ప్రవేశరుసుం లేదు ! మొదట అందిన పది ఎంట్రీలకు మిక్సర్ ఉచితం! బహుమతులు : టెలివిజన్ లేక టేప్‌రికార్డర్.

కన్సొలేషన్ బహుమతులు : నేషనల్ టు ఇన్ వన్ మోడల్ ట్రాన్సిస్టర్ రూ. 310 ఖరీదైనది అమ్మకం ధరపై. ఇది సేల్స్ ప్రమోషన్ ప్రణాళిక. ఒక పోస్ట్‌కార్డు మీద నమూనాలో చూపినట్లుగా 9 ఖాళీ గళ్ళను తయారు చేసుకొని, 20 నుండి 28 వరకు గల అంకెలను వాడుతూ, అడ్డంగా, నిలువుగా, ఐ మూలగా- ఎటు కూడినా టోటల్ 72 వచ్చేలా నింపి పంపండి. ఒక అంకెను ఒకేసారి వాడాలి. ఎంట్రీలు 20 రోజుల్లోగా అందాలి. మొదట అందిన 5 ఎంట్రీలకు ఫులన్ సూట్ ఉచితం!

**Olympic Traders (B-28)**
Post Box No' 9425 Delhi-10051.

అంటూ జేబులోంచి రెండు రూపా యలు తీసిచ్చాడు ఆఫీసర్.

"దండాలండీ! పానం రచ్చించి నారు!" రెండు చేతులతో నమస్కరించాడు ముసలాయన.

"ఫర్వాలేదులే తాతా! మనం ఒకరి కొకరం ఆదుకోకపోతే ఎలా? డబ్బు దగ్గర చూసుకొంటే అవతల రాబోయే ప్రమాదాన్ని తప్పించుకొనే దెలా? పోయిన డబ్బును సంపాదించుకోవచ్చు గాని, పోయిన కాలాన్ని తెచ్చుకోలేం గదా!" అని, "ఏమంటారు సార్?" అంటూ తన ప్రక్కనున్నాయన్ని పలుకరించాడు.

"నిజమండీ! మీరు చెప్పింది ఎంతో విలువయిన నగ్నసత్యం!" అంటూ ఒప్పుకొన్నాడు అతను.

"అవునండీ! మన సమాజం ఇలా వుందంటే మొదటిది నిరక్షరాస్యులు ఎక్కువ కావటం, రెండవది విద్యావంతులయిన వారు, వారిని నిర్లక్ష్యము చేయటం. వారంతా ఒకే త్రాటిపై నడిచి దేశ సేవ చేయాలనే యోచన చేయకపోవటం."

"నిజం! నిజం!!" అంటూ ఒప్పుకున్నాడు ప్రక్కతను.

ఇంతలో కండక్టర్ 'రైట్' అనటము, బస్సు కదలటం జరిగిపోయింది.

"సార్! ఎవరయినా దయయుంచండి సార్! కొద్దిగా కూర్చుంటాను. ఆపరేషన్ చేయించుకొన్నాను, క్రింద కూర్చోలేను...." అంటూ అందర్నీ ప్రాధేయపడుతున్నాడొక నడి వయస్కుడు. అతని గడ్డం మాసి వుంది. చిరుగుల చొక్కా వేసుకుని వున్నాడు.

"ఛ!....ఇది బస్సా! లేక వెధవ గవర్నమెంటు హాస్పిటలా! ముష్టి వాళ్ళు, జబ్బువాళ్ళు....ఛ....ఛ! పేరుకు ఎక్స్‌ప్రెస్ బస్సు అనేగాని సిటీబస్ కంటే జనాల్ని త్రొక్కుతారు. ఇంతకంటే గడ్డిలారీ మీద పోవటం నయం!" విసుక్కొన్నాడొక నవ యువకుడు.

ఆఫీసర్ తను ప్రక్కకు జరిగి, ప్రక్కతనును బ్రతిమాలి ఆ వ్యక్తికి మధ్యలో చోటిచ్చాడు.

"ఎక్స్‌క్యూజ్ మి సార్! మీరేమనుకోకండి! ఒక్క మాట! మన మందరం తలా ఒక పని మీద పోతున్నాం. ఎక్కడో ఎక్కుతాం! ఎక్కడో దిగిపోతాం! ఈ కొద్ది సమయమే మనమంతా కలిసి ఉండేది. అవసరాల ఎక్కువ తక్కువలను బట్టి ఆర్డినరీ, అర్జెంటు బస్సుల నెక్కుతాం. మనం కాలం కలిసొచ్చేందుకు. శ్రమ తగ్గేందుకు ఇటువంటి బస్సులెక్కితే, బీదవాళ్ల

ఎక్కువ భాగం ఎంతో అవసరమయిన పనులుంటేనే ఎక్కుతారు. అలాంటప్పుడు బస్సు మనకు ఇరుకు అనిపించినా కొద్ది సేపు ఓపిక పడితే అది వారి జీవితాల్లో ఎనలేని మేలు చేసినవారమవుతాము....” ఆగాడు ఆఫీసర్.

వెనుక సీట్లోని వ్యక్తి ఇతని వైపు తీవ్రంగా చూశాడు.

“నేనిలా అన్నానని మీరేం అనుకోవటం లేదు గదా! మీకేదయినా బాధ కలిగిస్తే నన్ను క్షమించండి” మళ్ళీ అన్నాడు ఆఫీసర్.




నమూనా టోటల్: 81

మొదట అందిన 5 ఎంట్రీలకు మిక్సర్ ఉచితం।

బహుమతులు: టెలివిజన్ లేక టేప్ రికార్డర్.

కన్సొలేషన్ బహుమతులు : నేషనల్ టు ఇన్ వన్ మోడల్ ట్రాన్సిస్టర్ రూ. 310 విలువైనది అమ్మకపు ధరపై. ఇది సేల్స్ ప్రమోషన్ ప్రణాళిక.

| | | |
|---|---|---|
| | 32 | |
| 26 | | |
| | | 29 |

| | | |
|---|---|---|
| 26 | 31 | 24 |
| 25 | 27 | 29 |
| 30 | 23 | 28 |

ఒక తెల్లకాగితంపై 9 ఖాళీ గళ్ళను నమూనాలో చూపిన మాదిరి తయారు చేసికొని 24 నుండి 32 వరకు గల అంకెలను ఉపయోగించి, అడ్డంగా, నిలువుగా, ఐ మూలగా-ఎటు కూడినా టోటల్ 33 వచ్చేలా నింపి పంపాలి. ఒక అంకెను ఒకేసారి ఉపయోగించాలి. ఎంట్రీలు 20 రోజుల్లోగా అందాలి. మొదట అందిన 5 ఎంట్రీలకు వులన్ సూట్ ఉచితం।

**Geneva Electronics (B-28)**
**P. B. No. 94.2, Delhi-110 051.**

"నీకు లవ్ లెటరివ్వటానికి మీ తమ్ముడికి రూపాయి ఇచ్చాను" అన్నాడు రవి తన ప్రేయసి జయతో.

"అంతేనా! అదే ఈశ్వర్రావు అయితే నాల్రూపాయలిచ్చేవాడు" అంది జయ తేలిగ్గా.

—ఎ. ఉమాదేవి,
గోపాలపట్నం.

అవతలి వ్యక్తి కూల్ అయిపోయాడు. "మీలాంటి వ్యక్తి ఒక్కరే సమాజాన్ని మార్చగలరా సార్! నేటి సినిమాలు, నేటి ఫాషన్లు, నేటి దొంగతనాలు అంతా ట్రిక్స్! అంతా మోసం!" అన్నాడు శాంతంగా.

"ఆగండి! అక్కడే మీరు పొరబడుతున్నారు. ప్రతి ఒక్కరికీ కొన్ని ఆదర్శాలుంటాయి. వాటిని ఆచరణలో పెట్టటానికి అందరూ ప్రయత్నిస్తూనే ఉంటారు. ఎవరి కెవరం ఇట్లా అనుకుంటే సమాజాన్ని మార్చలేం! అందరూ ధైర్యంగా నిరుత్సాహ పడకుండా పోరాడాలి. ఇక ఫాషన్లు అంటారా! అవి వదిలేయండి! జీవితం అనుభవించడానికే గాని అవస్థపడటానికి కాదుగా! ఇక సినిమాలు, మంచి సినిమాలు అనిపించినవి చూస్తున్నారు. ఇష్టం లేని వాట్ని ప్రజలు తిరస్కరిస్తున్నారు. నిర్మాత నెత్తిన గుడ్డ వేసుకొని పోతూనే ఉన్నాడు. ఎంత మోడరేట్ దొంగతనాలు జరుగుతున్నాయో అంతకంటే మోడరన్ టెక్నిక్స్‌తో మనవాళ్ళు దొంగల్ని పట్టేస్తున్నారు. ఏమంటారు!...." అన్నాడు.

"మీరు చెప్పేది సబబుగానే వుందండీ!" ఏకీభవించాడు అవతలి వ్యక్తి. తరువాత ఎన్నో విషయాల మీద సమాజాన్ని గురించిన విమర్శలు, ప్రతి విమర్శలు జరుగుతున్నాయి.

ఇంతలో బస్సు టంగుటూరులో ఆగి మళ్ళీ బయలు దేరింది. అక్కడ ఇద్దరు స్త్రీలు మాత్రమే ఎక్కారు. ఒకామె చేతిలో రెండేళ్ళ పాప ఉంది. ఒకటే ఏడుపు బస్సు ఎక్కినప్పట్నుంచీ. అందరూ ఆ స్వర భీకరానికి చెవుల్లో వ్రేళ్ళు పెట్టుకొన్నారు. 'యేడపనీయ కండి ఓదార్చండి' అంటూ కండక్టరు అరుస్తూనే వున్నాడు. ఆ యిల్లాలు మాత్రం ఏం చేస్తుంది?

ఆఫీసరు ముందు సీట్లో వాళ్ళమ్మ భుజం మీద తలానించి చిందులు వేస్తున్న ఆ అ పాపకి తన

జేబులోని రంగుల పర్సు చూపించి చేతులు సాచాడు. ఆ పాప ఏడుపు మాని అతని వైపు 'ఇంత అమాయకుడివా' అన్నట్లు ఆశ్చర్యంగా చూసింది.

"ఆ పాపను ఇలా ఇవ్వండి. నేను సముదాయిస్తాను" అంటూ తను అందుకున్నాడు ఆఫీసరు.

ఆఫీసరు జాలి గుండెకు, అతనిలోని ప్రేమానుభూతికి బస్సులోని వారంతా కరిగిపోయారు. యెంత సున్నిత మయిన మనసు కానిదే, ఏడుస్తున్న చిన్న పిల్లను ఎత్తుకొని ఆడిస్తాడు. అందరికీ అతనంటే అభిమానం యేర్పడింది. కొద్ది సేపటికి పాప అతని చేతుల్లో నిద్రపోయింది. ఆఫీసరు మెల్లగా పాపను వాళ్ళ అమ్మకు అందించాడు. ఆమె అతని వైపు 'కృతజ్ఞతా' పూర్వకంగా చూసింది. దానికి సమాధానంగా చిరునవ్వు నవ్వాడు. అంత వరకూ పాపను నిద్రపుచ్చిన అతనూ క్రమేణా తనూ నిద్రలోకి జారిపోయాడు. బస్సు వేగపు అలల తాకిడికి.

o o o

సోమయ్య ఆ రాత్రి గుంటూర్లోనే ఉండి ఎద్దులు తోలుకుని రెండో రోజుకల్లా తన ఊరు చేరుకున్నాడు. అతనికి చదువుకొన్న వాళ్ళంటే ఎంతో గౌరవం యేర్పడింది. తనకు ఆనాడు బస్సులో కలపిన బ్యాంకు ఆఫీసరే తనకు ఆదర్శమూర్తి అయ్యాడు. ఇప్పుడు సోమయ్య పెద్దకొడుకు ఇంజనీర్, రెండవ కొడుకు డాక్టర్. మూడవ కొడుకు మొన్ననే బ్యాంకులో ఆఫీసరుగా సెలక్టు అయ్యాడు.

బస్సు కుదుపుకు నడుములు విరిగినంత పనయ్యింది. క్రిందపడి లేచి కూర్చొన్నాడు సోమయ్య. ఆరె ఇదంతా కలన్నమాట. నిజమయ్యింటే యెంత బాగుండేది. అనుకొన్నాడు.

"యాండిది గలభానాగుందే" అంటూ కళ్ళు తెరిచాడు సోమయ్య. బస్సులో జనమంతా నిలబడి ఉన్నారు అందరి ముఖాలూ ఆందోళనగా ఉన్నాయి. డ్రైవరు బస్సును రోడ్డుకు ఒక వారగా ఆపాడు. బస్సులో రణ

---

"ఫస్ట్‌నైట్ ఎలా గడిచిందే" రమని అడిగింది లక్ష్మి.

"ఆ! ఆయనసిగ్గువదలగొట్టే సరికి తెల్లారింది" విసుగ్గా అంది రమ.

—ఎ. ఉమాదేవి,
గోపాలపట్నం.

కానిస్టేబుల్ రెండేళ్ళ కుర్రాడిని ఎత్తుకుని పోలీస్ స్టేషన్‌లో కొచ్చాడు. ఆ వెనుకే ఆ కుర్రాడి తల్లి వచ్చింది.

"ఏమిటి కేసు" అడిగాడు యస్సై.

"సార్! ఈ కుర్రాడు తల్లితోపాటు 'లేడీస్ సీట్లో' కూర్చున్నాడు. అందుకే పట్టుకొచ్చా" అన్నాడు కానిస్టేబుల్.

—ఎ. ఉమాదేవి,
గోపాలపట్నం.

గొణ ధ్వనికి ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు.

"ఓయమ్మో నా సూటుకేసు పోయిందో! అందులో నాలుగొందల రూపాయల డబ్బు, నాలుగు జతలు టెరీన్ చీరలున్నాయో! ఓయమ్మో'. యేడుస్తూందొకామె.

"అరె! నీగలభా పాడుగానూ! సరిగ్గా చూసుకోవమ్మా" అంటునే "ఓయమ్మో సచ్చినాను. నా నక్లెసు పోయిందో నానింక ఎందుకు బ్రతకనో, ఒయమ్మో ఇందాకటివరకూ ఉందే ఎపుడో బస్సులోనే గుండెలు తీసిన బంటు ఈ పని చేసిందే" అంటూ ఏడుపు మొదలు పెట్టింది ప్రక్కసీటామె. ఎవరికి వారు తమ తమ వస్తువులు చూసుకొంటున్నారు. దొరికిన వాళ్ళు సంతోషిస్తున్నారు. దొరకన వాళ్లు యేడుస్తున్నారు.

కండక్టరు జాగ్రత్తగా పరీక్ష చేస్తూ అందర్నీ బస్సులోంచి దింపాడు. దాటి వచ్చిన స్టేషను చిలకలూరిపేట. అక్కడ యెవరూ దిగలేదు కాని ఇద్దరు ఎక్కారు. మరయితే ఈ వస్తువులన్నీ ఎవరు యెత్తుకు పోయినట్లు?

ఇంతలో ఉన్నట్లుండి పాప ఏడుపు మొదలెట్టింది. పాప తల్లి, అదే సూటుకేసు పోగొట్టుకున్నామె ఆఫీసరు కోసం చూసింది. అంతే ..."

కండక్టరు గారూ ఆఫీసరు ఎక్కడ?" అరిచింది.

అందరి కళ్ళు అతని కోసం వెదికాయి. ఎక్కడా కనిపించ లేదు.

"యెవరో గాని ఒకతను చిలకలూరి పేట దాటి ఓ పది మైళ్ళు వచ్చింతర్వాత 'బస్సు ఆపవయ్యో! నిద్రలో ఊరు దాటి చాల దూరం వచ్చేశాను" అన్నాడు. ఆపాను. ఆ చీకట్లో చేతిలో సూటుకేసుతో దిగిపోయాడు."

"మనిషెట్లాగున్నాడు" అడిగాడు కండక్టరు ఆతృతగా.

"హిప్పీ. బెల్ బాటమ్ పాంటూ, షర్టూ టక్ చేశాడు. పెద్ద మీసాలు.

మనిషి కూడ పొడుగ్గా ఉంటాడు"
"బుద్ధుందటయ్యా! పేసింజరు ఆప మంటే ఆపడమేనా! కండక్టరు చచ్చాడనుకున్నావా! లేక నేనే మొనగాణ్ని అంతా నా చేతిలో వుంది అనుకున్నావా"
"మిష్టర్ మర్యాదగా మాట్లాడు. నీవు జోల పాటలో హాయిగా సీటు కానుకొని నిద్రపోతుంటే, నేను ఇంజను ఆఫ్ చేసి నిన్ను లేవగొట్టి• "పేసింజరు దిగాలంటున్నాడు. దింపమంటావా" అని అడగాల్నా! నన్ను ఇక్కడ పెట్టింది ట్రాఫిక్ జూసుకొంటూ జాగ్రత్తగా డ్రైవ్ చేయమనిగాని, నిన్ను కాపలా కాస్తూ రోడ్డు ప్రక్కన బస్సాపి నిద్రపొమ్మని చెప్పలా గవర్న మెంటువాళ్ళు" 'రంయి' మని లేచాడు డ్రైవరు.
"అయ్యో అసలింతకూ ఇక్కడ కనిపించనివాడు ఆఫీసరు. జరిగింది చూసుకొందాం! ఇప్పుడయినా అతనీపని చేశాడంటే నమ్మలే కున్నాం" అంటూనే "అయ్యో నా పర్సు పోయింది. అందులో అయిదు వందల రూపాయలూ, రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయి" ఏడుపు లంకించు కొన్నాడు ఆఫీసరు ప్రక్కసీట్లో కూర్చొని అంతవరకు అతని ఆశ యాల్ని తెగ మెచ్చుకొన్న యువ కుడు.
"ఆయినా ఆఫీసరు దొర కానా మంచోడే" అనుకొంటూ సంక లోని తన సంచీ తెరిచాడు సోమయ్య. అందులో డబ్బులేదు గాని. డబ్బు చుట్టిన పేపరు కాగి తాలు మాత్రం ఉన్నాయి. "ఓ రయ్యో! నాను సచ్చినానో, రెం డేలు రూపాయలు నట్టేట్లో మునిగి పోనాయో, ఈడింత గుండెలు తీసిన బంటనుకోలేదో! ఎద్దులేం కొనేది నాకర్మో" అంటూ యేడ వడం మొదలెట్టాడు.
ఇప్పుడు సోమయ్య మనసులో చదువు కొన్న వాళ్ళంటే ప్రేమ, అభిమానం, గౌరవం లేవు అదే స్థానంలో ఈర్ష్య, అసహ్యం

"ఏవిటండీ వీపునిండా రాతలు" చొక్కా విప్పిన భర్తను అడి గింది భార్య.

"ఎవరో కవి 'మీ మీ'ద కవిత రాస్తానూ అంటే- రాయమన్నా" అన్నాడు భర్త.

—ఎ. ఉమాదేవి,
గోపాలపట్నం.

యేమీ చేయలేని నిస్సహాయతా చోటు చేసుకొన్నాయి.

o o o

హైదరాబాదులో ఒక పెద్ద హోటల్ గదిలో టేబులు మీద పేర్చిన విస్కీ బాటిల్స్ వరుస. దాని కెదురుగా ఉన్న సోఫాలో ఓ వ్యక్తి ఒంటి మీద ఒక్క లుంగీతో జారగిల బడి కూర్చొని ఉన్నాడు. ప్రక్కనే ఉన్న పాతికేళ్ళ అందమైన అమ్మాయి విస్కీ బాటిలు ఓపెన్ చేసి గ్లాసులో పోస్తూ ఉంది. కొద్దిసేపటికి అతనిలో చలనం కలిగింది, కళ్లు తెరచి చూశాడు. మత్తుగా ఎదురుగా ఉన్న డైలీ న్యూస్ పేపరు అందుకున్నాడు. ఒక చోట అతని కళ్ళు ఆగాయి. వున్నట్టుండి వికటాట్టహాసం చేశాడు.

"చూశావా! రీటా!....ఇది చదువుతాను విను....పై ఫోటో లోని వ్యక్తి బందిపోటు దొంగలనాయకుడు. పోయిన వారం సిటీ బాంకులో జరిగిన లక్ష రూపాయల దోపిడీ ఇతని నాయకత్వంలోనే జరిగింది. మొన్న నెల్లూరు - విజయవాడ ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన పదివేల రూపాయల విలువగల దొంగతనం ఇతను చేసినదే. ఇతని ఆచూకీ, తెలిపి లేదా పట్టి ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును" చదివి చెప్పాడు.

రీటా పెదవులు అందంగా విచ్చుకొన్నాయి. "ఇప్పుడు మీరు పై ఫోటోకు పూర్తిగా ఆపోజిట్"

"అబ్బ రీటా!.... ఆ రోజు బాంకు దోపిడీ కంటె బస్సు లోనే ఎక్కువ కష్ట పడ్డాను. ఎన్ని ఆదర్శాలు చెప్పాననుకొన్నావ్ .... అయిలు ఆదర్శాలు పాజిటివ్‌లోనే ఆచరించాలని ఏముంది. నెగిటివ్‌లో ఆచరించాను. అంతే" గడ్డమూ, మీసాలు లేని ముఖాన్ని బిందె బోర్లించినట్లుగా ఉన్న నున్నని తలను తడుముకుంటూ నవ్వాడు.

ఆ నవ్వులో ఎన్నో భావాలు ధ్వనిస్తున్నాయి.

"ప్రతి విషయాన్ని రెండుగా మలచుకోవడానికి ఈ సంఘంలో ఎన్ని అవకాశాలున్నాయి? ఒక మనిషిని దుర్మార్గంతో ఎన్ని బాధలు పెట్టవచ్చో. మంచి పనం కనపరిచి అంతకంటె ఎక్కువ ద్రోహం చేయవచ్చు"

అందుకే పాలలో, నీళ్ళలాగా కలిసిపోయిన మంచి - చెడులను వేరు చేసే హంసలు అధిక సంఖ్యలో పుడితేగాని ఈ సమాజం బాగుపడదు. ●